# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## బాధితులకు.... అండగా ఉంటా..!

: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



వివరాలు 2లో

## దళిత బంధు నిధులు

### వెంటనే విడుదల చేయండి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతిపత్రమందజేసిన లబ్దిదారులు



వివరాలు 6లో

## అల్మాయిపేట వ్యక్తి దారుణ హత్య

భూ తగదాలే హత్యకు కారణం

- ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ అనిల్ కుమార్



వివరాలు 6లో

## ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని... సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులైన జిల్లా ప్రజలు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

వివరాలు 2లో





## గట్టి బంధోబస్తు.. ఏర్పాటు చేయాలి గోదాం చుట్టు..!

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్...

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ కలెక్టరేట్ ప్రక్కన గల ఈవీఎం గోదాం లో జరుగుతున్న ఈవీఎం మిషన్ ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ క్షేత్ర స్థాయిలో సోమవారం రోజున పరిశీలించారు.

వివరాలు 2లో

## వికలాంగుల పేన్షన్లు... వెంటనే మంజూరు చేయాలి

- ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి.
- అంత్యోదయ రేషన్ కార్డులుజారీ చేయాలి.
- ఎన్‌పిఆర్‌డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యం డి సాజిద్.




వివరాలు 4లో

## రామాయంపేటలో వైభవోపేతంగా... మార్కండేయ ఉత్సవాలు

మార్కండేయ విగ్రహంతో పద్మశాలీల శోభాయాత్ర



వివరాలు 5లో

## గట్టి బంధోబస్తు.. ఏర్పాటు చేయాలి

# గోదాం చుట్టు..!

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్...



మొదటిపేజీ తరువాయి...
ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూంల బయట సిసి కెమెరాల పనీ తీరు టీవిలో చుస్తు పరిశీలన, ఎప్ ఎల్ సి హల్ లో ప్రత్యేక గుర్తింపు కార్డు, ఫోన్ బయట డిపాజిట్, డోర్ ఫ్రెమ్ మేటల్ డిటెక్టర్ మరియు హండ్ ఎల్డ్ మెటల్ డిటెక్టర్ ద్వారా పూర్తి గా పరిశీలించాకే లోనికీ పంపాలని అలాగే గోదాం చుట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలిస్ అధికారులకు తెలిపారు. ఈవీఎం మిషన్ చెకింగ్ లను జాగ్రత్తగా అత్యంత పకడ్బందీగా జరపాలని 13మంది టెక్నికల్ ఇంజనీర్ల బృందం కు తెలిపారు. ప్రతిది ఈసీఐ నిబంధనల ప్రకారమే జరపాలని తెలిపారు. ఎప్ ఎల్ సి లాగ్ బుక్, స్ట్రాంగ్ రూం లాగ్ బూక్ , ఈవిఎం గోదాం విజిటర్ రిజిస్టర్ లను పరిశీలించి సంతకం చేశారు. ఈవీఎం మిషన్ల ఎప్ఎల్ సి ప్రక్రియకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని...

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

మొదటిపేజీ తరువాయి...


సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ ఓ సరికొత్త పథకమని దీని ప్రారంభించడంలో ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు .పి ఎం విశ్వకర్మ పథకం కు 18 రకాల చేతి వృత్తుల వారు అర్హులని తెలిపారు.స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే ఇనుప పనిముట్లను చేసే కమ్మరి, వడ్రంగి , కంసాలి , చర్మకార వృత్తిలోని మోచీలు, వీధులలో తిరుగుతూ తాళాలు ఇతర మరమ్మత్తులు చేసేవారు, బీట కమ్మరి, బంగారు ,వెండి తయారు చేసే అవసలివారు, కుండలు చేసే కుమ్మరి, బుట్టలు అల్లె మేదరి వారు, ఇంటి నిర్మాణ పనులలో ఉండే ఉప్పరి వారు, పొరకలు తట్టలు చేసే ఎరుకలి వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీ ఇంకా చేపలు పట్టే బెస్త కుల వృత్తులలో 18 ఏళ్ళు పైన బడిన వారు దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. కామన్ సర్విస్ సెంటర్లలో(అఖిఅ) తమ ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్, బ్యాంకు పాస్ పుస్తకం మరియు ఆధార్ తో లింకు వున్న మొబైల్ ఫోను తీసుకుని వెళ్ళి తమ వివరములను నమోదు చేసుకోవాలనీ తెలిపారు. సిఎస్సి వివరాల కోసం గ్రామ పంచాయతీ సెక్రెటరీ / ఎంపీ ఓ / ఎంపీడీవో లను సంప్రదించాలని సూచించారు. గ్రామ పంచాయితీ స్థాయిలో పరిశీలించిన పిదప అర్హులైన వారి జాబితాను జిల్లా కమిటీ స్క్రూటీని చేసి, రాష్ట్ర కమిటీకి పంపడం జరుగుతుందని తెలిపారు.పి ఎం విశ్వకర్మ కు ఎంపిక అయిన వారికి టూల్ కిట్ ప్రోత్సాహకం కింద రూ. 15,000/-, పి ఎం విశ్వకర్మ డిజిటల్ గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం, శిక్షణ కాలంలో రోజుకు రూ. 500/- స్టైఫండ్, మార్కెటింగ్ లో సహాయ పడటం, బ్యాంకు నుంచి మొదటి విడతలో పూచీకత్తు లేని వ్యాపారభివృద్ధి రుణం ఒక లక్ష రూపాయల వరకు తీసుకుని 18 నెలలలో 5 శాతం వడ్డితో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెండో విడతలో రుణం రూ.2 లక్షల వరకు తీసుకుని 30 నెలలలో చెల్లించాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు మరియు గ్రామ సెక్రేటరీలు పథకంపై విస్తృత ప్రచారం కల్పించి అర్హులైన వారందరూ దరఖాస్తూ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పథకం కింద జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎస్సీ ఎస్టీ ,బీసీ సంక్షేమ శాఖ లు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపాలిటీ, ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం, సంగారెడ్డి నందు అవగాహణ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ , బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, డిపిఓ, డి ఆర్ డి ఓ, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి, సదాశివపేట వరకు మెట్రో రైలుకై

## ధర్నా కొరకు పిలుపు నిచ్చిన గోదావరి అంజిరెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో రేపు ఉదయం 11 గంటలకు మెట్రో రైలు మియాపూర్ నుండి సదాశివపేట మున్సిపాలిటీ వరకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నారు ,కావున ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర ,జిల్లా ప్రజాప్రతినిధులు ,నాయకులు మండల, మున్సిపల్ మరియు డివిజన్ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు , శక్తి కేంద్రం ఇంచార్జిలు బూత్ అధ్యక్షులు ,కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయం వంతం చేయవలసిందిగా కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్, రాజు గౌడ్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మగ్గం వర్క్ మరియు ఫాబ్రిక్ పెయింటింగ్ పై ఉచిత శిక్షణ




కొండపాక మేజర్ న్యూస్ నాబార్డ్ వారి సహకారంతో కుకునూర్పల్లి మండలకేంద్రంలో ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ పై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా గ్రామ మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ , వెలుగు ఎపీఎం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగంగా 30 మంది మహిళలకు 20 రోజుల పాటు ఉచిత శిక్షణ నిర్వహిస్తామని అన్నారు రోజూ శిక్షణ తో పాటు మధ్యాహ్న భోజనం మరియు 1000 రూపాయి లు ఇస్తామని తెలిపారు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటు బ్యాంకుల ద్వారా సే రుపు ద్వారా రుణ వసతి కల్పించి వారు సొంతంగా జీవనోపాధి పొందడానికి స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుంది. అన్నారు ఇట్టి సదవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని గ్రామ మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ ఏపీఎం శ్రీనివాస్ మహిళలకు సూచించారు ఈ కార్యక్రమంలో వెలుగు సిసి లింగం గారు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం గారు వివో లీడర్లు మరియు వివోఏలు 30 మంద మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాలను వెలికి చేయడానికి

## వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుంది

### ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బొల్లారంలోని వశిష్ట మోడల్ స్కూల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనకు వారు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల వారి వారి వయసులకు అనుగుణంగా నైపుణ్యాలను వెలికి తీయడానికి అచరణాత్మకంగా తెలియజేయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో దోహదం చేస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో వశిష్ట మోడల్ స్కూల్ కరస్పాండెంట్ లోకనాథం, ప్రధానోపాధ్యాయురాలు ఎన్ హైమవతి, ఉపాధ్యాయ బృందం తోపాటు వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు....

# అండగా ఉంటా..!



మొదటిపేజీ తరువాయి...
దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/తోగుటమండల పరిధిలోని కాన్గల్ వైస్ ఎంపిపి బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గృహ ప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు జప్తి లింగారెడ్డి పల్లి మల్లన్న ఆలయం వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. గుడికందులలో గంగనిగల్ల మల్లయ్య సతీమణి రాజవ్వ ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బంగరుగల్ల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బోంపల్లి మనోహర్ రావు రొట్టె రాజమౌలి పార్టీ మండల అధ్యక్షులు జిడిపల్లి రాంరెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య ఎంపిటిసి కొమ్మ శరత్ మండల మాజీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి నాయకులు తోయేటి ఎల్లం బక్క కనకయ్య పులి రాజు గురువరెడ్డి బాల్ రెడ్డి నంట పరమేశ్వర్ రెడ్డి రాజశేఖర్ నర్సింలు తదితరులున్నారు.

# పింఛన్ల కోసం ఎదురు చూపులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పింఛన్లు రాకపోవడంతో లబ్దిదారులు పింఛన్ల కోసం ఎదురు చూడవలసిన దుస్థితి నెలకొంది. పింఛన్లు వస్తేనే గానీ పూట గడవని కుటుంబాలు రోడ్డున పడే దౌర్భాగ్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఒకటవ తారీకున్నే జీతాలు ఇచ్చి భేష్ అనిపించుకున్న ప్రభుత్వం పింఛన్ దారులను మరచిపోయారా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బి.ఆర్ ఎస్ పార్టీని పదే పదే విమర్శించిన కాంగ్రెస్ నేతలు పింఛన్లు సకాలంలో వేయాలనే సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా అంటూ విమర్శలు వెలువడుతున్నాయి. చేతిలో చిల్లగవ్వ లేక వృద్దులు మందుల తెచుకొలేక పోతున్నామని కంటతడి పెడుతున్నారు. పింఛన్లు పెంచుతాం పించన్ దారులను అన్ని విధాలా అడుకుంటామంటు గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే పించన్ దారులను ప్రభుత్వం విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏ స్థాయిలో విమర్శించారో ఆ విమర్శలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించాలని కోరుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాజగోపాల్ పేట ఎస్సైగా భాస్కర్ రెడ్డి




మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఎస్సైగా భాస్కర్ రెడ్డి సోమవారం పదవి భాధ్యతను చేపట్టారు. చేర్యాలపోలీస్ స్టేషన్ నుండి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ పని చేసిన ఎస్సై మోహన్ రెడ్డి సీసీఆర్బికి బదిలీ పై వెళ్ళారు.

# దుబాయ్‌లో తెలుగోడి సాహసోపేతమైన స్వాగతం




13,000 అడుగుల ఎత్తులో దూకుడు



మేజర్ న్యూస్,నంగునూర్:- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అబుదాబి నగరంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ముందస్తుగా తెలంగాణ యువకుడు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన నాగిళ్ల శ్రీకాంత్ మన దేశ త్రివర్ణ పతాకం చూపిస్తూ జై హింద్ నినాదాలతో దుబాయ్ లో అదివారం స్కైడైవ్ తో సాహసోపేతమైన స్వాగతం పలికారు. అబుదాబి నగరంలో బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణన్ అలయం ప్రారంభానికి సిద్ధమైంది. నరేంద్ర మోధీ ఈనెల 14న దేవాలయ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలయ ప్రారంభానికి ఒక రోజు ముందు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని భారతీయులను ఉద్దేశిస్తూ ఫిబ్రవరి 13న 'అహ్లన్ మోడీ' సమావేశంలో ప్రసంగిస్తారు. అబుదాబిలోని జాయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో ఈ భారీ సమావేశం జరగబోతోంది. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధానికి ముందస్తుగా స్వాగతం విన్యాసాలు చేశారు. అందులో నాగిళ్ల శ్రీకాంత్ పాల్గొనడం మిత్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కు చెందిన ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న శ్రీకాంత్ హైదరాబాదులోని తన మిత్ర బృందం జే బీ రియల్ ఎస్టేట్ గ్రూప్ కంపెనీ తరఫున అబుదాబి కి వెళ్లారు. అక్కడ 13వేల ఫీట్ల ఎత్తు నుంచి స్కై డైవ్ చేస్తూ భారత పతాకాన్ని చూపిస్తూ స్వాగతం పలికాడు.

# హిందూ బాంధవులు కదలిరావాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 19న సిద్దిపేటలోని వెంకటేశ్వర దేవాలయం వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహినీచబడుతుందని హిందూ వాహిని సంయోజక్ బసవరాజు సత్యం అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో హిందూ వాహిని రాష్ట్ర నాయకులు భూమిరెడ్డి తో కలిసి శివాజీ విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం కరపత్రిక, గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 19 రోజున సాయంత్రం నాలుగు గంటలకు రేణుకా మాత దేవాలయం నుండి వెంకటేశ్వర దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించ తల పెట్టామని తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీ సిద్దేశ్వరానందగిరి స్వామిజీ చే శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. విగ్రహావిష్కరణ తర్వాత సామాజిక సమరసత ప్రముఖ్ అప్పల ప్రసాద్ ప్రసంగం, భోజనాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. హైందవ బందులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగా తెలంగాణ ప్రాంత హిందూ వాహిని రాష్ట్ర సంపర్క సహసంయోజక్ గా కస్తూరి భూనీరెడ్డిని, రాష్ట్ర సమాచార సేకరణ సహసంయోజక్ గా నరహరి నూతనంగా సిద్దిపేట నుండి ఎన్నికయ్యారు. కస్తూరి బూంరెడ్డి, చల్లా బాల్ రెడ్డి, చినుముల నరహరి బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి హిందు వాహిని సిద్దిపేట జిల్లా శాఖ తరఫున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహ సంయోజక్ బండి కిరణ్ కుమార్, జిల్లా నిధి పరశురాములు, కార్యాలయ ప్రముఖ శ్రీకాంత్, పట్టణ సంపర్క ప్రముఖ రాజు ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, సిద్దిపేట నగర సహ సంయోజక్ మ్యూజిక్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు సైకిల్ యాత్రగా బయలుదేరిన పెద్ద శంకరంపేట పట్టణవాసి భానుచందర్ గౌడ్



పెద్ద శంకరంపేట... మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణం నుండి అయోధ్యకు పెద్ద శంకరంపేట కు చెందిన బలగం భానుచందర్ గౌడ్ సోమవారం ఉదయం పేట రామాలయం నుండి సైకిల్ పై. యాత్రగా తరలి వెళ్లాడు.. అయోధ్యలోని శ్రీరాముడికి అరకిలో వెండితో తయారుచేసిన ధనుస్సు (బాణం) సమర్పించడానికి వెళ్తున్నట్లు ఆయన వివరించారు.. పేట రామాలయం వద్ద ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. గ్రామ పెద్దలు.. తదితరులు గంగారెడ్డి. వడిచర్ల మల్లేశం కాజీపల్లి సంతోష్ కుమార్.. దశరథ్ సెట్ నారాయణ.. రవి.. వీరప్ప జైహింద్ రెడ్డి. సత్తయ్య సార్ హరికిషన్.. తదితరులు సన్మానించగా సైకిల్ యాత్రగా అయోధ్యకు తరలి వెళ్లాడు.. గతంలో సైతం రామ జన్మభూమి ఉద్యమ సమయంలో అయోధ్యకు వెండి ఇటుకలు సైతం సైకిల్ యాత్రగా వెళ్లి భానుచందర్ గౌడ్ సమర్పించారు.. ఇలాంటి భక్తి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన్ని పలువురు అభినందించారు..

# పేటలో మార్కండేయ జయంతి




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మార్కండేయ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని మార్కండేయ మందిరంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పద్మశాలి సంఘం బాధ్యులు వడిచర్ల మల్లేశం.. జంగం రాఘవులు.. పడాల రవి.. రమేష్ అరుణ్ వెంకటేశం.. పెంటయ్య రాము తదితరులు పాల్గొన్నారు...

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడిస్) గరిమా అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 23 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నంద సరస్వతి స్వామి ఆశ్రమానికి ముస్లిం బాయ్ బాబా కులమతాలకు అతీతంగా తన ప్రేమతో...

**స్వర్గీయ షేక్ పారిద్ పేరట అవును ప్రేమతో ఇవ్వడం జరిగిందని మహ్మద్ బాబా**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిర్ దొడ్డి మండల కేంద్రంలోని మాదనందసరస్వతి స్వామి ఆశ్రమాని తన తండ్రి స్వర్గస్తులైన షేక్ పారిద్ యొక్క జ్ఞాపకార్థం కోసం తన కుటుంబసభ్యులు మహేమ్మద్ బాబా కులమతాలకు అతీతంగా శివ పార్వతుల కళ్యాణోత్సవంలో భాగంగా హిందు ముస్లిం సమనమేనని బావంతో తన తండ్రి పేరిట సోమవారం నాడు మాదనంద సరస్వతి స్వామి ఆశ్రమానికి ఒక అవును ప్రేమతో ఇచ్చానని చెప్పారు. ఇది భారత దేశంలో హిందు ముస్లిం బాయ్ బాయ్ అంటు తను అవును ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ బహుమానకార్యక్రమాల్లో చంద్ర చేఖర్ ఆశ్రమ చిప్ప శివకుమార్ స్వామి వారి శిష్యులు తదితరులు ఉన్నారు.

# సిద్దిపేటలో సురభి ఉచిత వైద్య శిబిరం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేటలోని టి హెచ్ ఆర్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొండం కవితా సంపత్ రెడ్డి, సురభి మల్టీస్పెషల్టి హాస్పిటల్ పిఆర్వో పరుశురాములు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 420 మందికి పైగా పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత నాలుగు రోజుల నుండి సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రజలు వాటినిసద్వినియోగపరుచుకోవాలని అన్నారు. అలాగే సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అతి తక్కువ ధరలకే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నమని తెలిపారు. పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులను అందజేసి సమస్య ఎక్కువగా ఉన్నవారిని హాస్పటల్కు వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాల్సిందిగా రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ జనరల్ సర్జన్ ఆర్థోపెడిక్ ల వైద్య నిపుణులు కంటి చిన్నపిల్లల వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల వికలాంగుల పెండింగ్ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

- ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి.
- అంత్యోదయ రేషన్ కార్డులుజారీ చేయాలి.
- ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యం డి సాజీద్.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యం డి సాజీద్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు బడ్జెట్ లో కేటాంచకపోవడం అన్యాయం అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో కొంత మందికే ఆసరా పెన్షన్స్ వస్తున్నాయని అన్నారు.గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న వికలాంగుల ఆసరా పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వెంటనే పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించేందుకు స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ మార్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 4శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ ఆఫీసర్స్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్స్ కేటాయించలేదని అన్నారు. వికలాంగుల సమస్యలను ప్రత్యేక సమస్యలుగా గుర్తించాలని, వికలాంగుల హక్కుల చట్టం, 2016 (అర్ పి డి. చట్టం) ప్రకారం ప్రస్తుతమున్న అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వికలాంగులకు అనుకూలంగా మార్చాలని అన్నారు. బడ్జెట్కు అనుగుణంగా,వికలాంగుల కోసం ప్రత్యేక వైకల్య బడ్జెట్ను ప్రవేశపెట్టాలని,మంత్రిత్వ శాఖల్లో 5% నిధులు వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.2016అర్ పి డి చట్టంలోని వివిధ ఆదేశాలను నెరవేర్చడంతోపాటు, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 అమలు కోసం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద కూడా వికలాంగుల సాధికారత విభాగానికి డి ఇ పి డబ్లు డి నిధులు పెంచాలని అన్నారు వికలాంగులకు ఇచ్చే ఉపకరణాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జి ఎస్ టి ని తీసివేయాలని,ఉపాధి హామీ పథకంలో వికలాంగులందరికీ జాబ్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఢిల్లీ హైకోర్టు నిర్దేశించిన విధంగా వికలాంగులందరికీ ఏ ఏ వై కార్డులు ఇవ్వలని అన్నారు. ఈ సమావేశంలో వికలాంగులు లక్ష్మీనర్సయ్య, యాదగిరి, ప్రభాకర్, లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఘన సన్మానం



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక ఎంపీడీవో రామిరెడ్డి బదిలీ కావడంతో ఆయనలో మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు గత కొన్ని సంవత్సరాల నుండి కొండపాక మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించి కింది స్థాయి అధికారులకు ఎల్లవేళలా సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పడాలని వారు పేర్కొన్నారు ఎంపీడీవో సిబ్బందితోపాటు జిల్లా పంచాయతీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రాగల లక్ష్మణ్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ స్మైలాబ్ వారిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు కారోబర్లు తదితరులు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ మహోత్సవానికి హాజరైన మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని కేబీఆర్ కాలనీ కి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిన్నాల జనార్ధన్ రావు లక్ష్మి దంపతుల కుమార్తె హాసిని పుష్పాలంకరణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, కొలన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బాచుపల్లి జైపాల్ రెడ్డి,బీరప్ప యాదవ్, సతీష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు విజయ్ రెడ్డి, శేషారెడ్డి,మాణ్రాజు లు హాజరై చిన్నారి హాసిని ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,కాలనీ వాసులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# దాసరం గుట్టను కాపాడాలని కోరుతూ అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్‌కు వినతి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం చుట్టూ ఉన్న దాసరం గుట్టను కబ్జా చేస్తున్నారని వారి నుండి గుట్టను కాపాడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగా కృష్ణారెడ్డి అన్నారు సోమవారం రోజున ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ కు సీపీఎం అధ్వర్యం లో వినతిపత్రాన్ని అందజేశారు. వందల సంవత్సరాల నుండి దాసారం గుట్ట కొమురవేల్లి మల్లన్న గుడి పరిధి లో ఉందని దీని సర్వేనెంబర్ 305 లో 22 ,ఎకరాల 10 గుంటల భూమి ,దొరల కాలం నుండి ప్రభుత్వ భూమిని దేవాలయానికి వచ్చే విధంగా చూసేంతవరకు ఈ భూమిని బ్లాక్ లిస్టులో పెట్టాలని కావున దేవాలయం ద్వారా కానీ ప్రభుత్వం ద్వారా ఈ భూమిని కొమరవెల్లి మల్లన్నకు తీసుకోవాలని అప్పటివరకు ఈ భూమి క్రయవిక్రయాలు జరగకుండా ఆపాలని కొమరవెల్లి మండల అన్ని గ్రామాల నుండి ప్రజలు కోరుకుంటున్నారని కావున సీపీఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టులో ఈ భూమిని కొమురవెల్లి మల్లన్నకు కేటాయించాలని కేసు కూడా ఉందని పలుమార్లు దేవాలయ ఈఓ కు కలిసి మెమోరాండం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. కొమురవెల్లి మల్లన్న వసతి గృహాలకు గుట్ట పైకి వెళ్లే రోడ్లకు దాదాపు 7 కోట్ల రూపాయలు రోడ్లకు ఖర్చు పెట్టినారని అయినా ఆ డబ్బులు వృథా అయినవి తప్ప ఉపయోగం లోకి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు వాళ్ల స్వప్రయోజనాలకు కమిషన్లకు కక్కుతి పడి మల్లన్నకు భూములు తీసుకోవడంలో విఫలమైనారు ఇలాంటి డబ్బులు ఖర్చు పెట్టేటప్పుడు దేవాలయానికి పెద్ద ఆస్తి వచ్చేది కావున ఇప్పటికైనా ప్రభుత్వ వారధిగా ప్రధానంగా అధికారులుగా ఈ భూమిని దేవస్థానానికి వచ్చే విధంగా క్రయవిక్రయాలు జరగకుండా భూమిని బ్లాక్ లిస్టో పెట్టించి కొమురవెల్లి మల్లన్న కు దాసారం గుట్ట ని హిటాచీల ద్వారా గుట్టను పారదోలుతున్నారని కావున తక్షణం ఈ భూమిని మల్లన్న ఆస్తిగా మార్చడం కోసం తగిన ఆదేశాలు ఇచ్చేంతవరకు భూమిని కాపాడడం కోసం సిపిఎం కొమురవెల్లి, మల్లన్న భక్తులను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ భూమిని బ్లాక్ లిస్టు పెట్టించి క్రయవిక్రయాలు జరగకుండా మన కొమురవెల్లి దేవస్థానానికి తీసుకునే విధంగా ఆదేశాలు ఇచ్చి న్యాయం చేయగలరని అలాగే సుమారు పది ఎకరాల భూమి గుట్ట పక్కకు పార్కింగ్ స్థలం ఉపయోగంగా దీని ద్వారా దేవాలయానికి ఆదాయం వస్తుందని దేవాలయానికి పెద్ద ఆస్తిఅని దేవాలయం అప్పగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దాసరి ప్రశాంత్, తడూరి రవీందర్ , తదితరులు పాల్గొన్నారు

# పెద్ద శంకరంపేటలో భారీ చోరీ

## మూడు లక్షల రూపాయల నగదు మాయం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ :. పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన స్వర్ణకారుడు శ్రీనివాసచారి ఇంట్లో ఆదివారం దొంగతనం కావడంతో మూడు లక్షల రూపాయల నగదు మాయమైన సంఘటన చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే పేట పట్టణానికి చెందిన అవుసుల శ్రీనివాస చారి తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస చారి తన కుటుంబ సభ్యులతో ఆదివారం చుట్టాల వద్దకు ఫంక్షన్కు ఇంటికి తాళం వేసి వెళ్లాడు.. కాగా సోమవారం ఉదయం దాదాపు 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి ముందు తాళం తీయగా లోపటి భాగం రూములో అలమర తాళం పగలగొట్టి అందులోంచి మూడు లక్షల రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఆయన వివరించారు.. ముందు భాగంలో తాళం వేసినట్లుగానే ఉందని.. వెనుక భాగము నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో చేరబడి మూడు లక్షల రూపాయల నగదును దొంగలించినట్లు ఆయన వివరించారు.. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.. బాధితులు ఫిర్యాదు మేరకు అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. మెదక్ క్లూస్ టీం బృందం సభ్యులు పేట ఏఎస్ఐ లు విట్టల్ .. సునీత.. పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (క) గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ కుమార్ తాతయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపురం దయాకర్, తండ్రి రాంపురం బిక్షపతి(83) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, సోమవారం మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నిజాంపేట మండల జెడ్పిటిసి



పంజా విజయ్ కుమార్ అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోసొసైటీ చైర్మన్లు బాజా చంద్రం,బాపురెడ్డి,కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులుబీజ్జాసంపత్,,మావురంరాజు,రంజిత్ గౌడ్,అబ్దుల్ అజిజ్,లక్ష్మీ నర్సింలు, ఆకుల మహేష్, బైండ్ల నందు, మైపాల్,రాజేందర్,ధర్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో వైభవోపేతంగా మార్కండేయ ఉత్సవాలు

## మార్కండేయ విగ్రహంతో పద్మశాలీల శోభాయాత్ర





రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణం లో సోమవారం మార్కండేయ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా సాగాయి.ఈ సందర్భంగా పద్మశాలీ మహిళలు, సంఘు సభ్యులు మార్కండేయ విగ్రహంతో శోభాయాత్ర చేపట్టారు.అలాగే మహిళలు కలశయాత్ర ఇక్కడి మహంకాళి ఆలయం నుంచి ర్యాలీగా మార్కండేయ ఆలయం చేరుకున్నారు.కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు మద్దెల రమేష్,పాగాల బాల్ నరసయ్య,దేవాలయ చైర్మెన్ మద్దెల సత్యం, మహిళ చైర్మెన్ బల్ల కవిత,మద్దెల వాణి,యువజన విభాగం అధ్యక్షుడు మద్దెల సాగర్ లు ఉన్నారు.

# ఎస్బి కానిస్టేబుల్ వేణును, అభినందించిన సిపి అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున గర్ల్స్ హై స్కూల్ అవరణలో రాష్ట్రస్థాయి సూర్య నమస్కార్ పోటీల్లో ఎస్ బి కానిస్టేబుల్ వేణు, పాల్గొని 762 సూర్య నమస్కారాలు చేసి ఏడవ స్థానంలో నిలిచినందున పోలీస్ కమిషనర్ అనురాధ ను సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలువగా సూర్య నమస్కారాలు చేసినందుకు ఆయనను అభినందించి మెమొంటో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. మన దైనందన జీవితంలో శారీరక శ్రమ ముఖ్యమని తెలిపారు ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ యోగ, రన్నింగ్, వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ ఏదో ఒకటి తప్పకుండా చేయాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడల్లా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

# బాధిత కుటుంబ సభ్యులకు 2లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/ బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఇన్సూరెన్స్ 2లక్ష లచెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన స్వగృహం పోతరంలో మృతుని భార్య కొండ లక్ష్మి కి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్ దొడ్డి మండల పరిధిలోని చెప్యాల చౌరస్తా వద్ద ఇటీవల ఆటో ఢీకొని మిరుదొడ్డికి చెందిన కొండ వెంకటేశం మృతి చెందిన సంఘటన తెలిసిందే. కొండ వెంకటేశం గత సంవత్సరం ప్రమాదవశాత్తూ మరణించడం జరిగిందని. మృతునికి బి అర్ ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున సభ్యత్వ ఇన్సూరెన్స్ 2లక్షలు రూపాయలు మృతుని భార్య కొండ లక్ష్మి కి చెక్కును అందజేయడం జరిగిందని దుబ్బక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడు బి ఆర్ ఎస్ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న ఎంతో మంది కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఇన్సూరెన్స్ చేయించడంతో నేడు ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఆర్థిక భారోసా ఇస్తుందన్నారు. ఆయనతో మోతే గ్రామ మాజీ సర్పంచ్ కలేరు శ్రీనివాస్ బోరెం రాజేశ్వర్ నాయకులు తదితరులున్నారు.

# అల్మాయిపేట వ్యక్తి దారుణ హత్య

పోలీసుల అదుపులో నిందితుడు

భూ తగదాలే హత్యకు కారణం

– ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ అనిల్ కుమార్



అందోల్ మేజర్ న్యూస్ : అందోలు మండలం అల్మాయిపేటలో (50) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. అల్మాయిపేటకు చెందిన ఇస్మాయిల్, ఖరీమ్‌లిద్దరూ అన్నదమ్ములు. ఖరీమ్ భార్య హయాబీ పేరిట అల్మాయిపేట శివారులో 1.30 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమిలో తమకు వాటా ఉందని, ఉమ్మడి కుటుంబానికి సంబంధించిన ఆస్తి అంటూ ఇస్మాయిల్ కొడుకు మునిరోద్దీన్, హాయాబీ అల్లుడైన ఖమ్రోద్దీన్ అతని కొడుకు గఫర్‌ల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. గ్రామంలో నివాసం ఉంటున్న మునిరోద్దీన్, హైదరాబాద్‌లో స్థిరపడిన ఖమ్రోద్దీన్, అతని కొడుకు గఫర్‌లు అప్పడప్పుడు అల్మాయిపేట వద్దనున్న వ్యవసాయ భూమి వద్దకు వచ్చి సాగుచేయిస్తుండే వారు. సోమవారం హైదరాబాద్ నుంచి వచ్చిన గఫర్ పోలం పనులను చేయిస్తుండగా అదే భూమి వద్దకు మునిరోద్దీన్ వేళ్లడంతో గొడవకు దారి తీసింది. ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో గఫర్ మునిరోద్దీన్‌పై దాడి చేయడంతో కింద పడిన అతని ముఖంపై బండరాళ్లు వేయడంతో మునిరోద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్‌లు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని భార్య జమురున్నిషా ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు. ఇదిలావుండగా హత్య జరిగిన ప్రదేశంలో గఫర్ ఒక్కడే ఉన్నాడా లేదా అతనికి ఎవరైన సహకరించారా అన్నది పోలీసులు విచారిస్తున్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: గ్రామ పంచాయితీ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టే అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నారాయణరావుపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి కిషన్ రావు సోమవారం హెచ్చరించారు. గ్రామంలో ఐకేపీ మార్కెట్ సమీపంలో ఏలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నట్లు వచ్చిన పిర్యాదు వచ్చిందని, ఉన్నతాధికారుల అదేశాల మేరకు గ్రామ పంచాయితీ సిబ్బందితో కలిసి కూల్చివేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గ్రామ పంచాయితీ పరిదిలో నిర్మాణం చేపట్టేవారు ముందస్తుగా వారి ఇంటి నిర్మాణం స్థలంకు సంబంధించిన కాగితాలతో అనుమతులకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే గ్రామ పంచాయితీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజాలింగం మరియు సిబ్బంది పాల్గోన్నారు.

# గ్రూప్–4లో పేట యువతి ప్రతిభ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఇటీవల వెల్లడైన గ్రూప్- 4 ఫలితాల్లో పెద్దశంకరంపేటకు చెందిన చకిలం అంబిక ప్రతిభ కనబర్చింది. కామారెడ్డి జిల్లాలో జనరల్ విభాగంలో జిల్లా స్థాయిలో 16వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 1,024 వ ర్యాంకు సాధించింది. బిటెక్ పూర్తి చేసి గ్రూప్స్కు ప్రిపేర్ అవుతుంది. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్–4లో జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా అంబికను పలువురు అభినందించారు.

# విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి

రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ జలీల్






అందోల్ మేజర్ న్యూస్ : విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని టీ ఎం హెచ్ పి యస్ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ జలీల్ సూచించారు. సోమవారం స్థానిక స్వామి వివేకానంద కాళాశాలలో ఏర్పాటుచేసిన స్వయం పరిపాలన దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని వాళ్ళు మంచి స్థాయికి ఎదగాలని,గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించాలని, ఎలాంటి చెడు మార్గాలకు అలవాటు కాకుండా చెడుకు దూరంగా ఉంటూ మంచిని మాత్రం గ్రహించి ఆ మంచి నలుగురికి పంచాలన్నారు. చదువు జీవితంలో ఒక భాగమని, క్రమశిక్షణను ఇతరులతో ఎలా మాట్లాడాలో, అటువంటి దిక్సూచి చదువు ఉన్నత చదువులు చదివిన ఎంత ఎత్తుకు ఎదిగినా విద్యను బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఎప్పుడు గుర్తు ఉంటారని, విద్యార్థులు ఉపాధ్యాయులు గౌరవించాలని ఆయన సూచించారు గురువుల పట్ల ఎవరైతే ప్రేమాభిమానాలతో ఉంటారు వారిని ఇతరులు కూడా గుర్తిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజులతో పాటు బృందం పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రం పటం బహుకరణ



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావురూకుల గ్రామ పంచాయితీ సెక్రటరీ శిల్ప కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల 'రేవంత్ రెడ్డి ఫోటోను సోమవారం అందించడం జరిగిందని యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె గ్రామానికి చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను సన్మానించి చీరలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలు పారిశుద్ధ కార్మికులను పట్టించుకోని ప్రజా ప్రతినిధి నాధుడు లేడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెను వెంటనే పాశుద్ధ్య కార్మికులను సన్మానించి అరుదైన గౌరవం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రూ రల్ మండల అధ్యక్షులు గ్యార రఘుపతి, గొట్టం భూపతి రెడ్డి, రామస్వామి, ఏర్పుల ఎల్లయ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గుండంలో పడి వ్యక్తి మృతి

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు కాలుజారి పుల్లూరు బండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సమీపంలో నీ గుండంలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సమీపంలో చోటుచేసుకుంది. సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... సిద్దిపేట పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన దాసరి శివకుమార్ (19) వైండింగ్ వర్క్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో పుల్లూరు జాతర ప్రారంభమైన నేపథ్యంలో ఈనెల 10వ తేదీన జాతరకు వచ్చిన అతను ఆలయ సమీపంలోని కోనేరులో స్నానానికి దిగగా ప్రమాదవశాత్తు గుండంలో ఇరుక్కుపోయి మరణించాడు. అతడు మరణించిన విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. అతని తల్లి నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఎంపీడీఓకు ఘన వీడ్కోలు..



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశం కార్యలయంలో ఎంపీడీఓ దమ్మని రాముకు మండలంలోని తాజా,మాజీ ప్రజాప్రతినిధులు,అయా శాఖల అధికారులు,ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఘన వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీపీ లింగాల నిర్మల,మండలంలోని అయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీడీఓ కార్యలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,పీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీఓ దమ్మని రామును శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు.ఎంపీఓ విష్ణు వర్ధన్,ఏపీఎం నర్సయ్య,బీఆర్ఎస్ నాయకులు హజరయ్యారు.

# మసీదు నుంచి ప్రభుత్వ పథకాలు, సేవల కోసం రహ్నుమాయి కేంద్రం ప్రారంభం




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః వివిధ ప్రభుత్వ పథకాలు, సేవలతో ప్రజలను కనెక్ట్ చేయడమే లక్ష్యంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో లాంగర్ హౌజ్‌లోని మస్జిద్ ఈ మహమ్మదీయాలో ఏర్పాటు చేసిన 'రహ్నుమాయి' కేంద్రాన్ని ప్రభుత్వ సలహాదారు (మైనార్టీ సంక్షేమం) ఎండీ షబీర్ అలీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న అనేక పథకాలకు రేషన్ కార్డుల నమోదు కీలకమన్నారు. టీఎమ్ఆర్ఈఐఎస్‌లో అందిస్తున్న ఉచిత విద్యను వినియోగించుకునేలా మైనార్టీలను ప్రోత్సహించాలని కోరారు. మసీదుల్లోని ప్రతి కేంద్రాన్ని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన ఉన్న కౌన్సెలర్లు, నిపుణుల బృందం నిర్వహిస్తుందన్నారు. వీరంతా శిక్షణ పొందిన వారేనన్నారు. ప్రారంభంలో రహ్నుమాయి కేంద్రాలు 15-20 మసీదులలో తెరవబడతాయన్నారు. ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయడానికి ప్రత్యేక యాప్ రూపొందించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్‌కు చెందిన ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి, ప్రజారోగ్యానికి మధ్య వారధిగా గత పదేళ్లగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ పని చేస్తోందన్నారు. నగరంలో 15 మసీదుల సహకారంతో ఈ సిటిజన్ కనెక్ట్ నడవనుందన్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ చేసిన సర్వేలలో వివిధ ప్రభుత్వ పథకాలలో ముస్లిం మైనారిటీల నమోదు పేలవంగా ఉన్నట్లు తేలిందన్నారు. 32-35 శాతం ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు లేవన్నారు. 35-38 శాతం మందికి సరిదిద్దాల్సిన రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. 25 శాతం మందికి రేషన్ కార్డులు లేవన్నారు. 14 శాతం మంది పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారని తెలిపారు. 75 శాతం మందికి పైగా ఆరోగ్యశ్రీ కార్డులు లేవన్నారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల ఉపయోగించుకుంటున్న వారు కూడా తక్కువేనన్నారు. ఈ రహ్నుమాయి కేంద్రాలు వెనుకబడిన వర్గాల పిల్లలకు సహాయం చేస్తుందన్నారు. సర్వేలో మహమ్మారి తరువాత నగరంలో 10-12 శాతం మంది పిల్లలు బడి మానేశారన్నారు. రహ్నుమాయి కేంద్రాలకు ఐదు కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు జియో ట్యాగింగ్ చేశామన్నారు. విద్యలో ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఎన్‌రోల్‌మెంట్‌పై కౌన్సెలర్లు విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేస్తామన్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఓటరు ఐడీలు, పాన్ కార్డ్, వివాహ ధృవీకరణ పత్రం, సదరం సర్టిఫికేట్, ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు, వీధి వ్యాపారుల కార్డు తదితర విషయాలలో ఒంటరి మహిళలకు సహాయం చేస్తుందన్నారు. మిగిలిన వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చేస్తుందన్నారు. వృద్ధాప్య పింఛను, వితంతు పింఛను, ఒంటరి మహిళల పింఛను, మహాలక్ష్మి పథకం, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి పథకాలలో నమోదు చేసుకోవడానికి ఒంటరి మహిళలకు కేంద్రం మార్గదర్శకత్వం, సహాయాన్ని అందిస్తుందన్నారు. గృహ హింస, విడాకుల కేసులు పెరుగుతున్నందున కౌన్సెలింగ్, న్యాయ సహాయం కూడా కలదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల నుంచి ఎల్ వో సీ పొందడంలో కూడా డెస్క్ సహాయం చేస్తుందన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో విఫలమవుతున్న గోషా మహల్ సర్కిల్ ఏఎమ్‌హెచ్‌ఓ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బస్తీలు,వీధులు పరిశుభ్రంగా ఉండాలంటే సఫాయి కార్మికులు శ్రద్ధతో పని చేయాలి. ఈ పని జరగాలంటే వీరిని నడిపించే ఏ ఎమ్ హెచ్ ఓ బాధ్యతగా పనిచేయాలి. కానీ గోషామాల్ సర్కిల్ కు చెందిన ఏ ఏం హెచ్ వో శ్రీకాంత్ రెడ్డి అలసత్వంతో గన్ ఫౌండ్రీ డివిజన్లో పారిశుద్ధ్యం పడకేసిందనీ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ బీశ్వ తెలిపారు. వీధులు ,రోడ్లు ఊడ్చేవారు లేక చెత్తతో గబ్బు లేచిపోతున్నాయనీ వాపోయారు. సోమవారం గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిశ్వ ఉదయం సమయంలో డివిజన్లో పర్యటించారు. పారిశుద్ధ్య కార్మికులు తమ పనిని చిత్తశుద్ధితో చేయటం లేదని గమనించారు. వీరిని పర్యవేక్షించాల్సిన ఎస్ఎఫ్ఏలు శ్రద్ధ చూపకపోవడంతో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. కార్పొరేటర్ ఆదేశానుసారం బ్మీ ఓం ప్రకాష్

సోమవారం ఉదయం గన్ ఫౌండ్రీ బస్తీలోని రోజరీ కాన్వెంట్ పరిధిలోని చెత్తను ఏ ఏం హెచ్ ఓ కి స్వయంగా పిలిచి చూపించారు. ఎస్ ఎఫ్ ఏ లు తమ కింద ఉండే కార్మికుల పై పర్యవేక్షణ సరిగా ఉండదని, పైగా వారి వేలిముద్రలను డ్యూటీకి వచ్చిన సమయంలో తీసుకొని, తమ ప్రైవేటు పనులకు ఎస్ఎఫ్ఏలు వెళ్ళిపోతున్నట్లు తెలిసిందనీ అన్నారు. అనంతరం మళ్లీ పని ముగిసే సమయానికి వచ్చి వేలిముద్రలు తీసుకుంటున్నట్టు సమాచారం తెలిసిందన్నారు. ఈ కారణంగా వీరిపై పర్యవేక్షణ లేకపోవడంతో తమ ఇష్టాను రీతిలో వ్యవహరిస్తూ తమ పరిధిలోని వీధులను శుభ్రం చేయకుండా , చెత్తను సేకరించకుండా తమ సూపర్వైజర్ ,ఎస్ ఎఫ్ ఏ వచ్చేవరకు ముచ్చట్లు పెడుతూ కాలం వెళ్ళదిస్తున్నట్లు తెలిపారు. వీరు కేవలం డబ్బులు వచ్చేటువంటి వ్యాపార సముదాయాల ప్రాంతంలో మాత్రమే పరిశుభ్రం చేస్తూ, చెత్తను సేకరిస్తూ ఉంటారని తెలిసింది. వీరిని సక్రమంగా పనిచేయించాల్సిన ఏ ఎమ్ హెచ్ ఓ. ఇతని క్రింది ఉద్యోగులతో ఏనాడు మాట్లాడిన రోజు లేదని తెలిపారు. డివిజన్లో ఎప్పుడైనా ఎమ్మెల్యే లేదా ఉన్నత అధికారుల పర్యటన ఉంటేనే ,ఆ ప్రాంతాన్ని శుభ్రం చేస్తారని అన్నారు. లేకుంటే చెత్తను ఎత్తే వారే ఉండరనీ పలువురు తెలిపారు. ఈ విషయంపై స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ కమిషనర్ కు ఎన్నోసార్లు వినతి పత్రాలు, సంప్రదింపులు జరిపిన ఫలితం లేదని తెలిపారు. ఫుల్ బాగ్ బస్తీ ప్రాంతంలో చెత్తను ఎత్తే వారు లేక గుట్టల్లా పేరుకుపోయిందని చెప్పారు. ఈ బస్తీని పర్యవేక్షించే ఎస్ ఎఫ్ ఏ వెంకటేష్ విధులను మానేసిన, ఈ స్థానంలో కొత్త వ్యక్తిని ఇంతవరకు భర్తీ చేయలేదని తెలిపారు. కార్మికుల్లోనే ఒకరికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడంతో ఈ ప్రాంత కార్మికులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. డివిజన్లోని అగర్వాల్ ఛాంబర్స్ వద్ద డంపు చేసిన చెత్తను తొలగించాలని ఏం హెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఫలితం లేదని అన్నారు.దీనికంతటికి కారణం ఏ ఎమ్ హెచ్ ఓ నిర్లక్ష్యమేనని అన్నారు. గోషామల్ సర్కిల్లోనే పలు డివిజన్లో పారిశుద్ధ్యం గాడిదప్పితే ,ఈ అధికారికి చార్మినార్ సర్కిల్ విధులను కూడా అదనంగా అప్పగించినట్లు తెలిసిందన్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కళ్ళు తెరిచి పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని వెల్లడించారు. విధులను నిర్వర్తించడంలో విఫలమవుతున్న పారిశుద్ధ్య కార్మికులు వారిపై ఉండే సూపర్వైజర్లు, మీరు చేస్తున్న దందాలపై సమగ్ర సమాచారాన్ని డిప్యూటీ కమిషనర్ సేకరించాలని అన్నారు. తక్కువగా ఉన్న పారిశుద్ధ కార్మికులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్యం పై అశ్రద్ధగా వ్యవహరిస్తున్న

## ఎఎమ్‌హెచ్‌ఓ శ్రీకాంత్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలి : భీశ్వ ఓం ప్రకాష్



భీశ్వ ఓం ప్రకాష్ , బిజెపి నేత : సర్కిల్ ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి నిర్లక్ష్యంతో డివిజన్లో పారిశుధ్యం పూర్తిగా విఫలమైంది. సఫాయి కార్మికులపై పర్యవేక్షణ చేయాల్సిన ఎస్ ఎఫ్ ఏ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు వచ్చే వాణిజ్య సముదాయాల వద్ద మాత్రమే పని చేస్తున్నారు. బస్తీలను పట్టించుకోవడం లేదు. సఫాయి కార్మికులు తక్కువగా ఉండడంతో డివిజన్లో పారిశుద్ధ్యం పడకేసింది. వీరందరితో పని చేయించాల్సిన సర్కిల్ ఏ ఏం హెచ్ ఓ పూర్తిగా విఫలమయ్యాడు. డిప్యూటీ కమిషనర్ , జోనల్ కమిషనర్ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. లేకుంటే స్థానిక కార్పొరేటర్ తో కలిసి జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట నిరసన తెలువుతామని చెప్పారు.

# టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ విడుదల



హైదరాబాద్, మేజర్ న్యూస్: అధిక నాణ్యత గల నిర్మాణ పరికరాలు అందించడంలో పేరెన్నికగన్న టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ను హైదరాబాదులోని హైందవ గౌరిక్ కన్వెన్షన్లో టాటా హిటాచీ, రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అధీకృత డీలర్ పార్టనర్) సీనియర్ మేనేజ్మెంట్, కస్టమర్ల సమక్షంలో సోమవారం విడుదల చేశారు. ఇది తవ్వకంలో శ్రేష్టమైనది. విశ్వసనీయత కలది. ఈ సందర్భంగా టాటా హిటాచీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ బీకేఆర్ ప్రసాద్ మాట్లాడుతూ టాటా హిటాచీ ఉత్పత్తులకు ఇది అద్భుతమైన జోడింపు అన్నారు. కంపెనీ అచంచలమైన నిబద్ధతకు, క్రాఫ్టింగ్లో అంకితభావానికి నిదర్శనమన్నారు. ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ పరిశ్రమ ప్రమాణాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. శ్రేష్ఠతకు కొత్త బెంచ్మార్కును సెట్ చేస్తుందన్నారు. అధునాతన ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ దాని వారసత్వాన్ని కొనసాగిస్తుందన్నారు. మన్నిక, సామర్థ్యంతో అప్గ్రేడ్ చేసిన యంత్రం విభిన్న నిర్మాణ అవసరాలకు నమ్మదగినదిగా ఉందన్నారు. వినూత్న పరిష్కారంగా ప్రైమ్ కీర్తికి పునాది వేసిందని తెలిపారు. కొత్త, మెరుగైన ఇంజిన్ కలదన్నారు. ఐక్యూహెచ్ఎస్ అధునాతన హైడ్రాలిక్ సిస్టమ్, బహుళ మోడ్ ఎంపికలతో ఉందన్నారు. మెరుగైన ఆపరేటర్ సీటు, మల్టీకలర్ ఎల్సీడీ మానిటర్ ఉన్నాయన్నారు. 30 శాతం మృదువైన ఆపరేటింగ్ లివర్లు, కొత్త ఆడియో ప్లేయర్తో ఉందన్నారు. ఇన్సైట్ (టెలిమాటిక్ సూట్), 4జీ కనెక్టివిటీతో లభిస్తుందన్నారు.

# ప్రజా స్వామ్యంలో హింసకు తావులేదు

### మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం : మీడియా కమిటీ చైర్మన్ రాజు గుప్త

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని సరూర్నగర్ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ శ్రీకాకోళ్ల రాజు గుప్తా అన్నారు. సోమవారము ఆర్కే పురంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని అన్నారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసాల జరిగితే ,గిట్టు గిట్టుబాటు ధర లబిచక పోతే చైర్మన్ కు, సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం పాల్పడం సమంజసం కాదని అన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు .ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు.

# ఛలో నల్గొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ నాయకత్వం కృష్ణా నదీ జలాల సమస్యపై మంగళవారం నిర్వహిస్తున్న ఛలో నల్గొండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సికింద్రాబాద్ ఎంఎల్ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ఛలో నల్గొండ కార్యక్రమం ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై ఆయన సోమవారం సీతాఫలమండి కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి అడ్డగుట్ట, సీతాఫలమండి, మెట్టుగూడ, బౌద్ధనగర్, తార్నాక డివిజన్లకు సంబంధించి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలను నల్గొండ సభకు తరలించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. తాము మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించగలుగుతామని అన్నారు. కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునితలతో పాటు నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సత్వర చర్యలు: శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ డీసీ

అల్వాల్ మేజర్ న్యూస్ :ప్రజావాణిలో వచ్చి న అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పు డు పరిశీలన జరిపి సమ స్యలను పరిష్కరించాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న ఆయన,పలు సమస్య లపై ప్రజల నుంచి దరఖా స్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరి ష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. సాయంత్రం వేళలో పలు కాలనీలలో కుక్కల బెడద అధికంగా ఉందని, అక్కడక్కడ నిలిచి ఉన్న చెత్తాచెదారాన్ని,వ్యర్థ పదార్థాలను తొలగించా లని మల్లికార్జున గౌడ్, తూప్రాన్, లక్ష్మణ్, రవి, అంతోని తదితరులు ప్రజావాణిలో అధికారుల కు తమ సమస్యలను విన్నవించారు.దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్,ఆయా సమస్య ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి స్వామి నారాయణ అధికారులు పాల్గొన్నారు

## మార్కెట్ డైరెక్టర్ మహబూబ్ పటేల్‌కు

# ఘన సన్మానం



రాయికోడ్, సూర్య మేజర్: న్యూస్ రాయికోడ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మామిడిపల్లి గ్రామ స్థానికులు మహబూబ్ పటేల్ ఉమ్రహ యాత్ర విజయవంతంగా ముగించుకుని వచ్చిన సందర్భంగా సోమవారం నాడు మామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మహ్మద్ సలీం, మొహ్మద్ భర్కత్ భాయ్, మొగులయ్య, ప్రశాంత్ తదితరులు ఘనంగా సన్మానించారు.

# శ్రీ మార్కండేయ జయంతోత్సవ వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సోమవారం నాడు శివుని పరమ భక్తుడు చిరంజీవి వరప్రసాధితుడు భావన ఋషి జన్మ కర్త పద్మశాలి వంశ అఖండఖ్యాతిదనులైన శ్రీ మార్కండేయ మహర్షి జన్మదినమును పురస్కరించుకొని శ్రీ మార్కండేయ మందిరంలో మేలుకొలుపు సేవ నిత్యార్చన ఈశ్వరునికి రుద్రాభిషేకములు ధ్వజారోహణము మార్కండేయ స్వామికి రుద్రాభిషేకములు డోలారోహణము మార్కండేయ స్వామి మృత్యుంజయ హోమము కార్యక్రమంలు నిర్వహించారు దీనితోపాటు పట్టణంలోని పద్మశాలీ మహిళలు భారీ ఎత్తున ప్రతి వీధి వీధి నుండి కలశములు ఊరేగింపుగా నిర్వహించి మార్కండేయ మందిరంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మందిరంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మార్కండేయ అష్టోత్తర శతనామ స్తోత్రము 108 పుష్పాలతో శ్రీ మార్కండేయ స్వామికి పుష్పాభిషేకం చేపట్టడం జరిగింది చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించి అందులో ప్రథమద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సతీమణి చింత అరుణ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ ఈశ్వర్ మందిర్ ఆలయ కమిటీ చైర్మన్ చిలపరి రవికుమార్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు మరియు చేనేత సహకార సంఘం కమిటీ సభ్యులు పట్టణ పద్మశాలీలు భారీ ఎత్తున పాల్గొని శ్రీ మార్కండేయ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయండి.

–రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతిపత్రమందజేసిన లబ్ధిదారులు



బెజ్జంకి,సూర్యన్యూస్: గత ప్రభుత్వం గుర్తించిన రెండవ విడత దళిత బంధులో లబ్ధిదారులుగా గుర్తించిన వారికి ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసి గ్రౌండింగ్ ప్రక్రియ చేపట్టాలని మండలంలోని అయా గ్రామాల సుమారు వంద మంది లబ్ధిదారులు సోమవారం హైదారాబాద్ యందు ప్రజా భవన్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు లబ్ధిదారులు వినతిపత్రమందజేసినట్లు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు.లబ్ధిదారుల వినతిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.దళిత బందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్,అంబేడ్కర్ సంఘం నాయకులు బోనగిరి శ్రీనివాస్,దీటి బాలనర్స్,కనగండ్ల రాజేశం,బెజ్జంకి కిష్టయ్య,బిగుల్ల మోహన్,బామండ్ల లక్ష్మణ్,కనగండ్ల సురేశ్,బిగుల్ల సుధర్శన్,మాశం బాబు,జంగిటి శంకర్,మాంకాల స్వామి,బెజ్జంకి అనిల్,లింగాల అర్జున్,పొత్తూరి అంజి,కనగంఢ్ల శ్రీనివాస్ పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బీజేపీ తలపెట్టిన గ్రామ పరిక్రమ యాత్రను ప్రారంభించిన గోదావరి అంజిరెడ్డి మరియు పులిమామిడిరాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ గ్రామ పరిక్రమ యాత్ర నేటి నుండి ప్రారంభం కానుంది. ఈ యాత్రను ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా నుంచి బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారు , పులిమామిడి రాజు గారు ప్రారంభించారు. పులిమామిడి రాజు గారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారు దేశంలోని రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో పథకాలు రైతు భీమా, ఋణ సదుపాయం, పసల్ యోజన, ఎరువుల పంపిణీ, వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు అందిస్తున్నారని తెలియ జేశారు. మొదీ గారు రైతులకు అందిస్తున్న కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీకుకెళ్లాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మన కోసం శ్రమిస్తున్నటువంటి నరేంద్రుడికి ఓటు వేసి మరొకసారి ప్రధానిగా చేయవల్సిన భాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కొల్యారి రాజశేఖర్ రెడ్డి గారు, జనరల్ సెక్రటరీ మాణిక్ రావు గారు , సదాశివపేట మండల అధ్యక్షులు డి.సుధాకర్ రెడ్డి , బిజెపి నాయకులు గొర్లిల శివలింగం, వి.శ్రీశైలం, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రాజ్, నల్ల సాయి కిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సదాశివపేట మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో గోదావరి అంజిరెడ్డి గారు ప్రారంభించారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

## – బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్



పటాన్ చెరు మేజర్ న్యూస్. : మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలని బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్, జంట నగరాల కాపు సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మిరియాల రాఘవరావులు అన్నారు. ఆదివారం రాత్రి శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం, ఇస్నాపూర్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు సుబ్బారావు, వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మున్నూరు కాపు అత్మీయ కలయిక సమావేశం పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... మున్నూరు కాపుల అభివృద్ధి కోసం చర్చించారు. వారికి హెల్త్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సుమారు రెండు వందల మందికి గాలి అనిల్ కుమార్ సొంత నిధులు రూ. 10 లక్షలతో హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుటకు నిర్ణయించారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త గోవింద రావు, వ్యాపారవేత్త సోము సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకర్, ఇస్నాపూర్ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, సంగారెడ్డి జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది యాదగిరి, సీనియర్ కాపు నాయకులు, ఇస్నాపూర్ కాపు సంఘం ఫౌండర్ తిక్కిరెడ్డి విష్ణుమూర్తి, కాపు నాయకులు సత్తి హనుమాన్ అప్పారావు, పటాన్ చెరు, అశోక్ నగర్, చందానగర్, అమీన్ పూర్, గోపనపల్లి, బీడీఎల్ కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు.